



# ప్రేమ వ్యాపారమా?

కె. సీతారామ్

‘రాజేశ్వరి అపరంజిబొమ్మలా ఉంటుంది. అజంతా శిల్పసుందరిలా ఉంటుంది. తెల్లని పాలరాతి బొమ్మలా ఉంటుంది. ఆమె గంగలా నవ్వుతుంటే ఆ నవ్వులో సెలయేరు పారుతున్నట్టుంటుంది. ఆమె మాటల్లో మకరందం కురుస్తుంది. రాజేశ్వరి ఒకే ఒక్క నవ్వుతో మదమెక్కిన ఏనుగునైనా లొంగదీయగలదు. ఒక్కసారే ఒంటి కాలు మీద వంద మందిని సహితం నడిపించ గలదు.’

రాజేశ్వరిపట్ల సుందరమూర్తి అభిప్రాయాలివి. సుందరమూర్తి నెల రోజులు క్రిందట తన క్లాసురూమ్‌కి అనుకుని ఉన్న వరండాలో నించున్నప్పుడు అటు వేపుగా ఒక ఫియట్ కారు రివ్వున దూసుకుంటూ వచ్చి తనెదురుగా ఆగింది. కారులోంచి దిగిన అమ్మాయిని చూసి సుందరమూర్తి కళ్ళు చెదిరిపోయాయి.

తరవాత కారు రివ్వున దూసుకు పోవడమూ, ఆ అమ్మాయి తిన్నగా తన దగ్గరకే నడిచి రావడమూ క్షణంలో జరిగిపోయాయి.

"ఏమండీ! ఎం. ఎ. సైకాలజీ ప్రీవియస్ క్లాస్‌రూమ్, ఎక్కడ?" మృదుమధురమైన కంఠం ప్రశ్నించింది.

ఆ పిలుపుకి సుందరమూర్తి తొట్రుపాటు పడ్డా తమాయించుకుని—

"అరే మీరుకూడా ఎం. ఎ. సైకాలజీయేనా?" అని ప్రశ్నించాడు.

"అవునండి, మీరుకూడా సైకాలజీయేనా?" ఎదురు ప్రశ్న వేస్తూ, కళ్ళు చక్రాల్లా తిప్పిందామె.

"అవునండీ, ఇదే సైకాలజీ క్లాసురూమ్" అని చూపిస్తూ "అయినా ఈ రోజు క్లాసు లేదండి, ప్రొఫెసరుగారు ఎక్కడికో వెళ్ళారట. రేపటి నుండి ఉంటుంది" ఉత్సాహంగా చెప్పాడు సుందరమూర్తి.

"అలాగా థాంక్సండి." ఇన్ఫర్మేషన్ ఇచ్చినందుకు కృతజ్ఞతలు చెప్పింది రాజేశ్వరి.

"అన్నట్టు ఇంతకీ మీ పేరేమిటో తెలుసుకోవచ్చా?" ఆసక్తితో అడిగాడు సుందరమూర్తి.

"రాజేశ్వరి" మృదువుగా, నవ్వుతూ చెప్పి "నమస్తే


# ఆనాడూ ఈ నాడూ కొందరి చర్మ సౌందర్యం ఒక్కటే!




పియర్స్ అందించే నాజూకుతనాన్ని మీ చర్మానికి సమకూర్చండి. సబ్బుల తయారీలో ఓ శతాబ్దపు అనుభవం స్ఫటికం వలె గల ఈ ప్రతి ఒక్క సబ్బులోనూ ఇమడ్చబడింది. పియర్స్ యొక్క సౌమ్యత, స్వచ్ఛత ఈ సబ్బు ద్వారా మీరు చూడవచ్చు.

**పియర్స్ మీ చర్మాన్ని యవ్వనంగా, సుకుమారంగా ఉంచుతుంది**

(హిందూస్థాన్ లీవర్ వారి విశిష్ట ఉత్పత్తి ... లింటాస్-

వండి" అంటూ వెళ్ళిపోయింది రాజేశ్వరి.

రాజేశ్వరితో ఆ రోజు జరిగిన దగ్గర్నించి సుందరమూర్తికి మనస్తిమితం లేదు. ప్రేమ జ్వాలతో ప్రతి రోజూ రాజేశ్వరిని అభ్యర్థ్య చేస్తున్నాడు.

రాజేశ్వరి ఎప్పుడూ ఖరీదైన చీరలే కడుతుంది. ఖరీదైన మనుషులతోనే తిరుగుతుంది. ఖరీదైన కార్లోనే యూనివర్శిటీకి వస్తుంది.

అందం... హోదా... అంతస్తూ అన్నీ ఉన్న అమ్మాయి భార్యగా లభించడం కంటే జీవితంలో పొందవలసిన ఘనకార్యం ఏముంది. రాజేశ్వరి నా సొంతమే అయితే, నా ప్రేమ సామ్రాజ్యానికి రాణిని చేస్తాను. జీవితాంతం ఆమెకు ఊడిగం చేస్తూ బతుకుతాను. మనసులో శపథం చేసుకున్నాడు సుందరమూర్తి.

రాజేశ్వరిని అమితంగా ప్రేమిస్తున్నాడు సుందరమూర్తి. ఎటొచ్చీ తనది ఇంతవరకూ వన్‌సైడ్ లవ్‌గానే మిగిలిపోయింది. తన అభిప్రాయాన్ని ఆమె ముందుంచి ఆమె ఆమోదం కూడా తీసుకోవాలనుకున్నాడు.

మరునాడు యూనివర్శిటీలో రాజేశ్వరి ఏకాంతంగా ఉన్న సమయం చూసుకుని తన అభిప్రాయాన్ని ఆమె ముందు పెట్టాడు సుందరమూర్తి.

"రాజేశ్వరిగారూ! నేను మిమ్మల్ని ప్రేమిస్తున్నాను."

"అలాగా. నేను మిమ్మల్ని ప్రేమించడం లేదే." టక్కున నవ్వింది రాజేశ్వరి.

"అలా అనకండి. మీరు కాదంటే నేను ఏమై పోతానో నాకే తెలియదు" దీనంగా అన్నాడు సుందరమూర్తి.

"ఏమై పోతారు?" ఎదురు ప్రశ్నవేసింది రాజేశ్వరి.

"ఏమై పోతానా? కొన్నాళ్ళు పోయిన తరవాత గడ్డం, మీసాలు దట్టంగా పెంచుకున్న ఓ సన్యాసి ఎవరో కాదు ఈ సుందరమూర్తే."

"అంటే మీరు సన్యాసం పుచ్చుకుంటారా?" గలగలా నవ్వుతూ అడిగింది రాజేశ్వరి.

"నిస్సందేహంగా, మీరు నా ప్రేమను కాదనుకండి, నాకు ఆస్తీ, అంతస్తూ ఉన్నాయి. మా ఫాదర్ పెద్ద బిజినెస్ మాగ్నెట్. సంఘంలో మంచి హోదా ఉంది. మీ అంతస్తుకి మా అంతస్తేం తీసిపోదు." తన స్టేటస్ గురించి గర్వంగా చెప్పాడు సుందరమూర్తి.

"చూడండి సుందరమూర్తిగారూ! ప్రేమకు కావలసింది, ఆస్తీ, అంతస్తూ, స్టేటస్సు కాదండి. అంతకంటే అవసరమైంది మనస్సు."

"నాకూ ఉంది కదండీ మనస్సు." సుందరమూర్తి చటుక్కున అందుకున్నాడు.

"మీకు మనస్సు ఉంది కాదనడం లేదు. కానీ నా ప్రేమకు మీకు పరిపక్వ మనస్సు కావాలి."

"మీ మనసుకి పరిపక్వ మనసు కాదా. నాది" ఆవేదనగా అడిగాడు సుందరమూర్తి.

"అస్సలు అలా అనడం లేదు కాని మనిద్దరి అభిప్రాయాలు ఉత్తర దక్షిణ ధ్రువాలని నేను భావిస్తున్నాను. అందుకని మనిద్దరికు ప్రేమ ఫలించదు. దయచేసి మీ ప్రయత్నాన్ని విరమించుకోండి. వస్తా" అంటూ విసురుగా వెళ్ళిపోయింది రాజేశ్వరి.

రాజేశ్వరి తనని తిరస్కరించిందని బాధ పడలేదు సుందరమూర్తి. తనకి ఆ సమయంలో విసుగు చెందని విక్రమార్కుని కథలు గుర్తొచ్చాయి. గుర్తొచ్చిన కథల సారాంశాన్ని గుర్తెరిగి తన ప్రేమ ప్రయత్నాన్ని కొనసాగించగా, తెలిసిన సారాంశం ఏమిటంటే.—

రాజేశ్వరికి కొన్ని నిర్దిష్టమైన అభిప్రాయాలున్నాయి. కేవలం కట్నం కోసమే పెళ్ళాడే మగాళ్ళంటే ఆమెకి పరమ అసహ్యం. తనక్కాబోయే భర్త ఆదర్శవాదై ఉండాలి. స్త్రీల హక్కులను సమర్థించే వాడై ఉండాలి. భార్యను వంటింటికి మాత్రమే పరిమితం చేయకుండా భర్తతోబాటే సమానంగా బయట ప్రపంచంలో తిప్పాలి. అంతే.

అప్పటినుండి సుందరమూర్తి మారిపోయాడు.

ఎక్కడ బడితే అక్కడ స్త్రీ జాతి సమస్యల మీద సానుభూతిగా ఉపన్యసించడం మొదలుపెట్టాడు.

ఒకసారి యూనివర్శిటీలో డిబేటు కాంపిటీషన ఏర్పాటు చేశారు. దాంట్లో పాల్గొన్నాడు సుందరమూర్తి.

ఉమెన్స్ లిబ్ గురించి అనర్గళంగా మాట్లాడాడు సుందరమూర్తి. తరతరాలుగా స్త్రీ జాతి పురుష పెత్తనం క్రింద ఎలా అణగ ద్రొక్కబడి పోతున్నాదో ఆవేశంగా మాట్లాడుతూ తన ఉపన్యాసం ముగించాడు.

ఉపన్యాసం విన్న శ్రోతలు చప్పట్లు చరిచారు ఎంతో ఉత్సాహంగా. వాళ్ళతో బాటే రాజేశ్వరి మరింత గట్టిగా చప్పట్లు కొట్టింది. అంతే కాకుండా సుందరమూర్తికింత ఉన్నతాశయాలున్నాయా? అని ఆశ్చర్యపోయింది. ఈ మాటే సుందరమూర్తితో చెప్పింది సిగ్గు పడుతూ.

"క్షమించండి మీ కింత ఉన్నతాశయాలు ఉన్నాయనుకోలేదు. మీరు చాలా బాగా మాట్లాడారు."

"థాంక్స్ సర్ యువర్ బెస్ట్ కాంప్లిమెంట్స్" అని చెబుతూ గాలి కొట్టిన బెలూన్లా అయ్యాడు సుందరమూర్తి.

"నేను... మిమ్మల్ని... ప్రేమిస్తున్నాను" అని చెబుతూ పారిపోయింది రాజేశ్వరి. ఇంకేం ఎగిరి పోయింది బెలూన్ ఆకాశంలోకి.

* * *


"నాన్నా! నే నొక అమ్మాయిని ప్రేమించాను." తండ్రి గదిలోకి అడుగిడుతూ గొంతు పెగిల్చాడు సుందరమూర్తి.

"వ్వాట్ ప్రేమించావా?" కనుబొమ లెగరేశాడు రాజారావు.


"అవును నాన్నగారు నేను నా లైఫ్ పార్ట్నర్ని ఎనుకున్నాను, మీరు ఆశీర్వదించండి."

"లైఫ్ పార్ట్నర్ని ఎన్నుకున్నావు. బాగానే ఉంది. ఎన్నిక ముందు మన స్టేటస్‌కి తగ్గ, బిజినెస్ థింకింగ్ ఉందా? అని నే నడుగుతున్నాను" ప్రశ్నించాడు రాజారావు.

"ఓహో. అదా నాన్నా. సుందరమూర్తి మీ కొడుకు— బిజినెస్ థింకింగ్ లేకుండా ఏ పని చెయ్యడు."


దీర్ఘ వ్యాధులకు ఉత్తమ సిద్ధవైద్యం!



నరముల బలహీనత.
ధాతుపుష్టి. యవ్వనశక్తి.
హెర్నియా. చర్మవ్యాధులకు
పోస్ట్ ద్వారా కూడా కలదు.
వరిబీజం (బుడ్డ).
మూత్రవ్యాధులకు
ఆపరేషన్ లేకుండా-రండి.

డా॥ దేవర, బాక్స్ 551,
మద్రాసు-17

మీకు బేబీ/బాబు కావాలా!



ఆపరేషన్, ఇతర వైద్య చికిత్సలచే నిరాశ చెందిన సోదరీమణులు అనేకులు మా సలహాలచే సంతాన వంతులయి ఇచ్చిన యోగ్యతా పత్రములు గలవు. శ్రీ పురంపు వంధ్యాదోష నివారణ నిపుణులు.

ఉచిత వివరములకు.
శ్రీ నాగార్జున మూలిక కుటీరం,
రైల్వేస్టేషన్ వద్ద, రామాలయం వీధి.
తెనాలి-2

"ఇలా ఉండాలి ఆడ్రెస్ తగ్గ కోసుకుంటే. ఇంకేం శుభలేఖలు అచ్చు వేయించు." గ్రీన్ సిగ్నల్ ఇచ్చేశాడు రాజారావు కొడుకుని మెచ్చుకుంటూ.

* * *

మర్నాడు రాజేశ్వరి, సుందరమూర్తి బీచ్‌లో ఒక మూలకు పోయి ఇసుకలో కూర్చున్నారు.

"రాణీ! నువ్వు దేవకన్యలా ఉంటావు. నీ అంత అందమైన స్త్రీ నాకు భార్యగా లభించడం నిజంగా నా అదృష్టం." రాజేశ్వరి కళ్ళల్లోకి సూటిగా చూస్తూ చెప్పాడు సుందరమూర్తి.

"అన్నా మీరు మాత్రం రాజేమన్నారా లేరు. మీ అంతటి అందగాడు భర్తగా లభించడం నిజంగా నా అదృష్టం." సుందరమూర్తి కేసి చూస్తూ అన్నది రాజేశ్వరి.

"లేదు రాజేశ్వరి. నేనే నీకు తగినవాణ్ని కాదు. అసలు నేను నీ చేత ఏ రాజాగానో పుట్టవలసిన వాణ్ని." ముద్దుగా అన్నాడు సుందరమూర్తి.

ఈ మాట విన్న రాజేశ్వరి చటుక్కున ఆదోలా అయిపోయింది. అంతవరకు ఉన్న సంతోషం ఎగిరి పోయి, మొహంలో విషాద ఛాయలు పులుముకున్నాయి.

ఇది చూసి సుందరమూర్తి ఆందోళనతో "రాణీ! ఏమయింది అలా ఉన్నావేం?" ఆత్రుతగా అడిగాడు.

"మీకో నిజం చెబితే మన ప్రేమ విఫలమై పోతుందేమోనని భయంగా ఉందండీ." బొంగురు పోయిన గొంతుకతో చెప్పింది రాజేశ్వరి.

"ఫరవాలేదు చెప్పు." ఆసక్తిగా అడిగాడు సుందరమూర్తి.

"నేను చాలా పేదదాన్నండి. మీరనుకుంటున్నట్టు నేను డబ్బున్నదాన్ని కాదు. నేను కట్టుకుంటున్న ఖరీదైన చీరలేవీ నావి కావు నా స్నేహితురాలు సుజాతవి, అదే నన్ను దయ తలచి, కట్టుకోవడానికి చీరలు ఇస్తే వాళ్ళ కారులోనే తనతో బాటే యూనివర్సిటీ తీసుకొస్తూ ఉంటుంది."

"అలాగా మరి మీ నాన్నగారు ఏం చేస్తుంటారు." ప్రశ్నించాడు సుందరమూర్తి.

"చాలీ చాలని జీతంతో ఒక ఆఫీసులో గుమాస్తా ఉద్యోగం చేస్తూ కష్టపడి నన్ను చదివిస్తున్నాడు. నిజానికి స్కాలర్‌షిప్పు రాకపోతే మా నాన్న నన్ను చదివించ లేకపోయేవాడు" తన ఇంటి పరిస్థితి బాధ పడుతూ చెప్పింది రాజేశ్వరి.

"అరె బాగా చీకటి పడింది వెళదాం రాజేశ్వరి!" లేస్తూ అన్నాడు సుందరమూర్తి.

రాజేశ్వరి అతన్ని అనుసరించింది.

* * *

నాలుగు రోజులు పోయాక రాజేశ్వరి కో ఉత్తరం అందింది. గబగబా విప్పి చదివింది.

'రాజేశ్వరిగారికి—

సుందరమూర్తి వ్రాయునది.

నేను ఈ ఉత్తరం మా ఊరు నుంచి రాస్తున్నాను. మన ప్రేమ సంగతి, పెళ్ళి సంగతి నాన్నగారితో మాట్లాడాను. కానీ, ప్రయోజనం లేకపోయింది. ఆనేదో పెళ్ళి సంబంధం కుదిర్చారట ఆ అమ్మాయిని తప్పించి మరొకర్ని పెళ్ళాడ్డానికి వీల్లేదంటున్నాడు. నేను మా నాన్న మాట జవదాటలేను. దయవుంచి మన పరిచయాన్ని స్నేహంగానే భావించి నన్ను మరిచిపో.

ఇట్లు
సుందరమూర్తి.'

* * *

మరో నాలుగు రోజులు పోయిన తరవాత రాజేశ్వరి దగ్గర నుండి సుందరమూర్తి కో ఉత్తరం అందింది.

'సుందరమూర్తిగార్కి,

నిజానికి మీ ఉత్తరానికి ముందే మీ నిజ స్వరూపాన్ని గ్రహించాను. ఆ వేళ బీచ్‌లో నేను గుమాస్తా కూతుర్ని, బీదదాన్ని అన్నప్పుడు మీ ముఖంలో రంగులు ఎలా మారాయో గ్రహించాను. సుందరమూర్తిగారూ! నేను సైకాలజీ చదవడమే కాదు—మనుష్యుల్నికూడా చదవగలను.

నాకు కొన్ని నిర్దుష్టమైన అభిప్రాయాలున్నాయని మీకు తెలుసు. అందుచేతే మిమ్మల్ని మొదట్లో ప్రేమించక పోయినా, తరవాత మీరు వల్లించే ఆదర్శాలువిని మోసపోయి మిమ్మల్ని ప్రేమించాను. ఎందుకనో నాకు మిమ్మల్ని పరీక్ష చేయాలనిపించింది.

---

## పసందులు

ఏ ధుల్లో వర్ధించే రకరకాల భోజ్యాలు ముఖ్యం కాదు ... పంచిపెట్టే చయనవ్వాలు, ఆత్మీయత, ప్రేమ అభిమానం — ముఖ్యం.

—క్లారెండ్స

---

ఆ కారణంగా చిన్న నాటకం ఆడాను. చిన్న కథ అల్లి నేను బీదదాన్ని, గుమాస్తా కూతుర్నని చెప్పి అబద్ధం ఆడాను. నిజానికి మా నాన్నగారు లక్షాధికారి. మా నాన్న తలుచుకుంటే నీ లాంటి వాళ్ళను వంద మందిని కొనగలడు. నా స్నేహితురాలు సుజాత సంది డబ్బున్న వాళ్ళు కాదు. మంచి మనసు, మంచి ఆశయాలు ఉన్న వ్యక్తి.

నేను కాదంటే సన్యాసుల్లో కలిసిపోతానన్న మీరు, నా చేతికి ఏ గాజుగానో పుట్టవలసిన వాడినన్న మీరు నేను పేదయింటిదాన్ని అని చెప్పిన తరవాత మీ తండ్రిగారు మీకు మరో సంబంధం చూడ్డం, మీరు తండ్రిగారి మాట జవదాటలేకపోవడం మీ నిజ స్వరూపాన్ని బట్ట బయలు చేశాయి.

మీ వల్ల నేను నష్టపోకుండా ఇలా బయట పడ్డం నా అదృష్టమే. మీరుమాత్రం ఒక్క విషయం గుర్తుంచుకోండి — ప్రేమని కూడా వ్యాపార దృక్పథంతో చూసే మీ లాంటి యువకు లున్నంత కాలం ఈ దేశం బాగుపడదు. క్రొత్త జగతిని కోరే సరి కొత్త యువతరం మీ లాంటి సంకుచిత భావాలున్న వాళ్ళను క్షమించదు.

ఇట్లు
రాజేశ్వరి.'

ఉత్తరం పూర్తిగా చదివి నీరు కారిపోయాడు సుందరమూర్తి. డామిట్ కథ అడ్డం తిరిగిందంటూ కూలబడిపోయాడు. *

ఉచితము! ఉచితము!

తెల్లమచ్చలు

అన్ని రకాల మచ్చలను, ఎరుపురంగును మా ప్రఖ్యాత మందు అయిదు రోజులలో మార్చును. త్వరలోనే చర్మము మామూలు రంగు పొందును. ప్రచారము నిమిత్తం ఒక సీసా మందు ఉచితంగా పంప బడును. వెంటనే వ్రాయుండి. వివరాలకు:

BHARAT AYURVEDASHRAM
P.O. Katri Sarai (Gaya)

దేహపుష్టికి ఆరోగ్యానికి
పండిత డి. గోపాలాచార్యులవారి
జీవామృతం
1898 నుండి ప్రసిద్ధి గాంచినది
ఆయుర్వేదాశ్రమం (ప్రైవేట్) లిమిటెడ్
మద్రాసు—600 017

తెల్ల జుట్టును అంతమొందించుకోండి

రంగు పూతతో కాదు. మా సువాసన గల ఆయుర్వేద మన్‌మోహినీ హెయిర్ ఆయిల్ తెల్లజుట్టును శాశ్వతముగ సహజమైన నలుపు రంగుకు మార్చును. మెదడుతో పని చేయువారికి ఇది వరప్రసాదము. రు. 11/—. పూర్తికోర్సు రు. 30/—.

Him Kalyan Ausadhalaya (R.K.)
P.O. MAIRA BARITH (Patna)

